# పిచ్చిపిల్ల

మధ్యాహ్నం ఒంటిగంట కావస్తున్నది. అప్పుడే భోజనంచేసి వచ్చిన నేను మనుచరిత్ర చదువుతూ కూర్చున్నాను. "ఉల్లల దలకౌజలక పల్లవిత కదంబ ముకుళ పరిమళలహరీ హల్లోహల మదబంభర మల్లధ్వను లెసగ వినిరె మరుదంకురముల్" ఆ కమ్మని పిల్లవాయువులు ప్రవరుని గరకే కాదు, ఆ కావ్యరసాస్వాదనలో మైమరచిన నాకూ కూడ వస్తున్నట్టుగా వున్నాయి. ఎంత చక్కని వర్ణన. బాహ్య ప్రపంచమును మరపించి తన కావ్యజగత్తులో పాఠకుని లీనంచేసుకోగలవాడే నిజమయినకవి ... ఈ విధంగా నాలో నేను తర్కించుకుంటున్నాను. ఇంతలో వెనుకనుండి యెవరో నా భుజంపట్టి వూపినట్లయింది.

"ఎవరూ?—" వెనుదిరిగి చూచాను, మా అక్కయ్య.

"అరగంటనుండి పిలుస్తున్నాను. భుజం పట్టివూపేదాకా పలకవేం. అయినా యెప్పుడూ అపరధ్యానం, మతిలేనిదానిలాగ యేదో ఆలోచన ఏమిటేమిటి. మతిచెడలేదు గదా! యింతకీ యివాళ పోస్టుమాన్ వచ్చాడా?"

"ఆఁ వచ్చాడు" అప్రయత్నంగా అనేశాను.

అయినా అదేం మనిషో. పట్టుమని పది నిముషాలు వారపత్రిక గూడ పట్టినపాపాన పోదు మా అక్కయ్య. ఎప్పుడూ యింటియావ లేకపోతే వుత్తరాలు గొడవ అంతే.

"మనకేమైనా వుత్తరాలొచ్చాయా?" మళ్ళీ ప్రశ్న.

"అబ్బబ్బ...రాలేదే..." విసుగ్గా జవాబిచ్చాను.

"ఎందుకే వుత్తపుణ్యానికి కోపం వస్తుంది" అంటూ వెళ్ళిపోతోంది పాపం అక్కయ్య.

"హమ్మయ్య తొందరగానే వదిలింది" అనుకుంటున్నాను.

ఇంతలో 'పోస్టు' అంటూకేక, ఆ వెంటనే ఒక కవరు గుమ్మంలో పడడం, వెళ్ళిపోతున్న మా అక్కయ్య వెనుదిరిగి రావడం అన్నీ ఒక్కక్షణంలో జరిగాయి.

"అదేమిటే—పోస్టుమాన్ వచ్చి వెళ్ళాడన్నావుగా..." వుత్తరం అందుకుంటూ ఆశ్చర్యంగా అడిగింది అక్కయ్య.

అంతలో "ఎక్కడినుండమ్మా వుత్తరం" అంటూ అమ్మ వచ్చింది వంటింటినుండి.

"మీ అల్లుడుగారు రాశారమ్మా. వారం రోజుల్లో వస్తున్నారట. అయినా అమ్మా! మనకమల యిలా తయారయిందేమిటే" అంటు జరిగిందంతా యేకరువుపెట్టింది అక్కయ్య.

దాంతో మా అమ్మ "దీని పరధ్యాన మండిపోను. మనుషులు వచ్చిందీ లేనిదీ కూడ తెలియటం లేదన్నమాట" అంటూ అమ్మ పెట్టేవి నాలుగు పెట్టింది.

"హారి భగవంతుడా! ఏదో అనేసింది లెమ్మని వూరుకున్నా బాగుండిపొయ్యేది అక్కయ్య. అసలు ఆపోస్టుమాన్ యే మరేరి యానో వచ్చి పిలుపు పెట్టేసినా చిక్కులే వుండాపోయేది. ఇంతకీ నాకర్మ" నాలో నేను గొణుక్కున్నాను.

## అధరాపురపు తేజోవతి

అసలు మాకిది పరిపాటే. నేను కవిత్వమంటే చెవికోసుకొంటాను, కథలు రాయాలనీ, కవిత్వం చెప్పాలని మహా సరదా. జీవితంలో ఏనాటికైనా 'కవికోకిల' బిరుదు పొందాలని కలలు కంటూ వుంటాను. దానికి మొదటి సాధనంగా తెలుగు సాహిత్యమంతా అకళింపు చేసుకోవాలని తలపెట్టాను. కానీ ఏంలాభం! పుస్తకం పట్టుకుంటే చాలు, యమకింకరుల్లా వస్తారు మా అక్కయ్య, అమ్మా.

"ఈ పుస్తకాలతో ఒక్కపనిగూడ ముట్టుకోదమ్మా, మాయదారి పుస్తకాలు తగలెయ్య—ఎప్పుడో యివి లేకుండా చూసి (వుంటే ప్రాణాచారం పడ్తానని తెలుసుగాబట్టి) నిప్పువుల్ల అంటిస్తాను." అంటూ తెగిస్తుంటుంది మా అమ్మ.

"దానికేం, మహారాణి. పుస్తకాలు ముందేసుకు కూర్చుంటేచాలు, ఏ పని చెయ్యనక్కరలేదు." అంటూ మూతివిరుస్తుంది మా అక్కయ్య.

ఎప్పుడైనా పొరపాటున ఏ చక్కని ప్రబంధమో, కావ్యమో చదువుతూ మంచి రసవత్తరమైన ఘట్టములో వున్నపుడో లేక అందలి కవితామృతరసాస్వాదనతో హృదయము పొంగి అమందానందడోలికలలో వుయ్యాల లూగుతున్నపుడో, అంబరాన్ని చుంబించే అలలు చిగురించి వేలాదిగా భావపరంపర ఉదయించి కవితాప్రవంతి బయల్వెడలబోతున్నపుడో మా అమ్మ కఠోర భీషణ వాగ్బాణాలు, అక్కయ్య కర్కశ హస్తాలు నన్ను కదలించి రసజగత్తునుండి నిరస జగత్తుకు మళ్ళించడం మామూలే.

అనుభవైక వేద్యమేగాని యిటువంటి చెప్పనలవిగాని యీ దివ్య రసానుభూతి 'చెవిటికి శంఖూదినట్లు' రసగంధమేలేని వీరి కేలా తెలుస్తుంది లెమ్మని సరిపెట్టుకుపోతుంటాను దాన్ని.

అలనాడు ఆంధ్రకవితాపితామహుడు అల్లసాని పెద్దన కవిత్వం వ్రాయడానికి కావలసిన దేశకాలపరిస్థితు లన్నీ వర్ణించాడు.

నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి
యిచ్చు కప్పుర విడెమాత్మకింపయిన
భోజన మూయ్యెలమంచ మొప్పు, తప్పు
రయు రసజ్ఞులూహ తెలియంగల లేఖక
పాఠకోత్తముల్, దొరికినగాక యూరక
కృతుల్ రచియింపు మటన్న శక్యమే!...

మహాబాగా చెప్పాడు. కాని నన్నడిగితే మాత్రం ఒక్క కవికే కాదు. పాఠకుడికి కూడా ఈ పరిస్థితు లన్నీ వుంటేనేగాని కావ్యాలలోని రసానుభూతిని పొందలే డంటాను. అంతేకాదు, ముఖ్యంగా సోదర బంధువర్గము తప్పకుండా వుండాలి. అయినా ఎన్ని ఆటంకాలు వచ్చినా నా ప్రయత్నాన్ని మాత్రం విరమించేదాన్ని గాదు. 'ధీరుల్ విఘ్ననిహన్యమానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై ప్రారబ్ధార్థము లుజ్జగింపరుగదా!' అన్న సుభాషితాన్ని తల్చుకుంటూ.

..................

వారం రోజులు గడిచాయి. ఆనాడు మా బావ వస్తాడని అంతా హడావిడిగా వున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటవు కాస్త అలా రేడియో పెట్టాను. 'కుంతీ కుమారి' రికార్డు వస్తున్నది. పక్కింటి కెళ్ళి బూందిగరిటెలు పట్టుకు రమ్మన్న అమ్మ మాటలు మర్చిపోయి హాయిగా కూర్చొని రేడియో వింటున్నాను. ఎంత చక్కనిపాట. ఆ పాటలోని కవితా మాధుర్యం నన్నానంద సాగరంలో ముంచెత్తుతోంది.

అసలు ఈ పాట యింత శ్రావ్యంగా వుండడానికి కారణం కరుణశ్రీ కవితా మాధుర్యమా! లేక ఘంటసాల గాన మాధుర్యమా! కాదు కాదు. కరుణశ్రీ కవిత బంగారపుముద్ద. ఘంటసాల కంఠస్వరం దానికి వన్నె పెట్టింది. అయినా...

"బూందిగరిటెలు తెమ్మంటే యిక్కడ కూర్చున్నావేమిటే! మాటచెవికి పోతేగా లక్ష్యంలేదేమిటే" అంటూ అమ్మ వచ్చింది కేక లేస్తూ. దాంతో వులిక్కిపడి అసలు సంగతి గుర్తురాగా పక్కింటికి బయల్దేరాను బూందీగరిటె కోసం. అక్కడా అదేపాట. ఇక్కడైనా పూర్తిగా వినవచ్చు లెమ్మని

వంతో పీస్తూ పక్కనవున్న కుర్చీ మీద కూర్చున్నాను.

ఇంతలో ఆ యింటావిడ "ఏమ్మా! కనులా యిలా వచ్చావు?" అంటూ పలకరించింది. 'కుంతీకుమారి'లోని పద్యముల లాలిత్యాన్ని నెమరువేసుకుంటున్న నేను వచ్చిన పని మరచి తికమకపడ్తూ ఎదురుగావున్న పేపరు చూసి,

"పేపరు కోసమండీ" అన్నాను తడుముకుంటూ.

"మీరుకూడా రోజూ పేపరు తెప్పిస్తారుగా" అన్న ఆవిడకు ఏం చెప్పాలో తోచక, "యివ్వాళ ఎందుకో మా పేపరు రాలేదండీ" అనేసి పేపరు తీసుకు దక్కా వచ్చాను. అది చూసిన మా అమ్మ కోపమానం పెట్టి, "ఎందుకూ పనికిరాని దయింది రా బాబూ" అంటూ "నువ్వా నీవెళ్ళి బూంది గరిటెలు యిప్పించుమనరా నాన్నా పక్కింట్లో" అంటూ తమ్ముడిని పంపింది. "బ్రతుకు జీవుడా" అనుకుంటున్న నాకు "చిటికెలో పడిని ఒజ్జలించెటి ఆతిపవిత్రమ్ముగా కులజాతి పవిత్రమ్ము ఎంతో తరిగిందా పెంచిన్న" పాపయ్యగారి 'కుంతీకుమారి' మనోవీధిలో మళ్ళీ సంచరించింది.

ఇంతలో మా అక్కయ్య 'ఒపీవ్ చంటాడు ఎక్కడున్నాడో' మాడు. కర్చీఫు బలలం మీద తోసేస్తుంటాడు. కాస కనిపెట్టి వుండు" అంటూ హెచ్చరించింది వంటింటి నుండే.

నేనామాటవిన్నాను కాని అది పూర్తిగా మనసులో నాటక, పటించుకోలేదు.

అప్పుడే నడక నేర్చుకున్న ఆ గడుగ్గాయి ఎప్పుడు వెళ్ళాడో యేమో కుర్చీని కొస్తా మీదకు తోసుకుని గుక్కపెట్ట యేడ్వటం అక్కయ్య అమ్మ పరుగెత్తుకురావటం కన్ను మూసి కన్ను తెరచేలోగా జరిగాయి.

"ఎదురుగా వుండేనా!..." ఏడుస్తున్న బాబు నెత్తుకుంటూ అన్నది అక్కయ్య.

"అది వుందీ లేనట్లేనమ్మా..." అమ్మ తోడువచ్చింది.

రోజూ దిద్దేవాళ్ళను యేడ్పేవా కోపం రవ్వట్లు యెప్పుడూ వుంటేగానక దిగు తెంగుకని ఏరిపెట్టుకున్నాను.

...................

ఆ రాత్రి మా బావ వచ్చారు. అందరం భోజనాలకు కూర్చున్నాము. వెండికంచాలలో అన్నమూ కూరలూ వడ్డించారు.

"ఇదేమిటమ్మా!..."

"చింతచిగురూ, బచ్చలికూర కలిపినపప్పు" అమ్మ జవాబిచ్చింది.

ఎప్పుడూ సాహిత్యాన్ని నెమరువేస్తుండే నాకు 'పల్లెనాటిసీమ పల్లెటూళ్ళో'...'తిం త్రిణీ లలితాంకురమ్ములు పూనుబచ్చలికాకము కూర్చుకూడుతో...' మెళిచించి ఆరగిస్తూ 'అలప్రాతిన చమ్మల చేసు ద్రాక్షన...' శ్రీనాథుని పవాలుకు పిల్చిన శ్రీనాథ కవిసార్వభౌముడు భోజనంబువిధిన తరుక్కున మెరవగా చుక్కన నవ్వేశాను. పక్కనే వున్న మా వాళ్ళంతా విస్తుపోయారు.

"అదేమిటి పప్పును చూసి నవ్వుతావు" చాలా ఆశ్చర్యంగా అన్నారు బావ.

"నా కర్మనాయనా...ఏం చెప్పను! పిచ్చి ముదిరి మతి తారుమారయింది," అంటూ పాతపురాణం మొదలెట్టింది అమ్మ.

"ఎప్పుడూ వున్నగొడవే గా...కానీ లెమ్మను"కున్నాను.

..................


పదిరోజులు గడిచాయి. ఆ నాడు రాత్రి నాకు ఎంతకూ నిద్రపట్టలేదు. బయట వున్న మిద్దె వెన్నెల పిండారబోసినట్లుగా వుంది. పోనీ అలా వెళ్ళి ఆ వెన్నెల్లో కొంచెంసేపు కూర్చుందామని తలుపు తీసి ఆరుబయట వెన్నెలలో కూర్చున్నాను.

ఎంత చక్కని దృశ్యము. నిర్మల నీలాకాశము పరిపూర్ణ కళాశోభితుడైన శీతాంశుడు. నిద్రించే నీలమేఘశ్యాముని వక్షఃస్థలముపై దివ్యమణులు ప్రకాశించే కౌస్తుభమణిలా, స్వర్గలోకపు కాంతులు భూతలందాకా ప్రసరిస్తున్నట్లుగా నిర్మల నీలాకాశములోని నిండుచంద్రుని ఏమని వర్ణించగలను! ఎంతని వర్ణించగలను! ఆ రాకాసుధాకరుని స్నిగ్ధకౌముది అన్నిటిపై, గిరులపై, తరులపై సర్వత్రా వెదజల్లుతూ చిందిస్తున్నది. ప్రకృతి కాంత తో విరబూసిన అభిరామసుందరిలా తెలుగింటి ఇల్లాలుగా యెంత ప్రశాంతంగా వున్నది!!

ఎంత చూచినా తనివితీరని ఆ ప్రకృతి సౌందర్యాన్ని యింకా యింకా తిలకించాలని యింకా యింకా వర్ణించాలని తహతహపడుతున్నాను. ఇంతలో నా భావనలకు భయంకర సింహగర్జనలా మా అమ్మ గొంతు వినిపించింది. 'ఈ ప్రశాంత నిశావేళ ...కూడా మా అమ్మకు ముసుగు రా... భగవంతుడా' అనుకున్నాను.

"ఓసి నీ యిల్లు బంగారంగానూ. రాత్రి తలుపులు తీసిపెట్టి యేం చేస్తున్నావే?" అంటూ అమ్మ మొదలెట్టింది.

## బహుమతి పొందిన కార్టూన్



"చెడుపకురా చెడేవు!"

—నిర్మల, మద్రాసు

# నీమ్‌కు




సాటి
లేనేలేదు
మీ పసు చిగుళ్లు
ఆరోగ్యవంతంగా
మీ పళ్లు గట్టిగా
వుండడానికి

2000 సంవత్సరాలుగా
దాని విశిష్టత లోకవిదితం

## నీమ్
టూత్ పేస్ట్

"అందాలొలికే చిరునవ్వు" అనే పుస్తకం కోరిన వారికి పంపబడును

ఆధునిక టూత్ పేస్టులో వాడబడు అవసరమైన క్షారములు అన్నింటితో కలిపి, వేపలోని శక్తివంతమైన భాగములన్నియు పొందియున్న ఒకేఒక టూత్ పేస్ట్

**ది కలకత్తా కెమికల్ కం., లి., కలకత్తా-29**

NTP-191-78

దక్షిణ ఇండియా ఆఫీసు : 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.



మనోహరమైన
మల్లెపూవుల సువాసన
ఆనందించుటకు
**పాల్-తోరా పర్‌ఫ్యూమ్**
&
**పాల్ తోరా హెయిరాయిల్**
వాడండి.
అన్ని చోట్ల మీకు లభించును.
ది మోహిని ఏజెన్సీస్
పర్‌ఫ్యూమర్స్
జకారియా బిల్డింగ్,
ఈజీ జిడ్ బందర్ రోడ్, బొంబాయి-9

ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయగోరుచున్నారు.

# పిచ్చిపిల్ల

అమ్మ కేకలు విని నిద్రపోతున్న వాళ్ళంతా వచ్చారు యిరుగు పొరుగుతోసహా ఏమిటేమిటంటూ.

అమ్మ పెద్ద గొంతేసుకుని జరిగిందంతా చెప్పింది.

దాంతో మా అక్కయ్య "అమ్మా నా కనుమానంగా వుంది. దీనికి కొంచెం పిచ్చి ఏమైనా పట్టిందేమోనని లేకుంటే అర్ధరాత్రి భయంలేకుండా యిలా వొంటరిగా అరుబయట కూర్చోగలదటే" అన్నది. వచ్చిన వాళ్ళంతా కూడా 'ఏం పిచ్చో ఏమిటో' అనుకుంటూ ఎవరిదోవన వాళ్ళు వెళ్ళిపోయ్యారు.

లోపలకు వచ్చి తలుపులు వేసుకున్నాక నా బావ "అత్తగారూ! యిదవొకరకం పిచ్చి లెండి. నాకు తెలుసు. దీనికి పెళ్ళిచేసేసరికి ఈపిచ్చిగిచ్చి వొదిలిపోతయి" అంటూ సలహాయిచ్చాడు.

"ఏమిటో నాయనా! దీనిసంగతి నాకు బొత్తిగా అర్థం కావటంలేదు. తండ్రిలేని పిల్లలని గారాబంగా పెంచాను. దీనికు యిది యిటా పిచ్చిదయి కూర్చుంది "ఏమి చేసేది" అంటూ కళ్ళొత్తుకుంది.

"మీరింకేం దిగులుపడకండి అత్తగారూ నే చెప్తాగా. చక్కటి సంబంధం చూసి తొందరలో పెళ్ళిచేసేసరి యీ పిచ్చిగిచ్చి తక్కువ కుదురుతుంది."

"కుదురుతుందంటావా బాబూ. దాని కూడా నువ్వే పూనుకోవాలి నాయనా... మాకు వేరే ముందెవ్వరున్నారు. వాడు మా స్వీకృతకుం కోయెను. ఇక అల్లుడివైనా కొడుకువైనా నాకు నీవే నాయనా బాబ్బాబూ... ఏదో సంబంధం చూసి ఆ మూడు ముళ్ళు పడేయించావంటే నీకు పుణ్యముంటుంది నాయనా. దశ్చ నీకడుపున పుడతాను." "అంటూ" ఏకతప్ప ఇతరం చెబుతున్న ధోరణిలో అమ్మ ప్రార్థన, ఆమె పాలిట ఆపద్బాంధవుడుగా మా బావగారి అభయప్రదానం అన్నీ చూస్తున్న నేను పొంగివచ్చే నవ్వు నాపుకోలేక నిండా ముసుగు తన్ని పడుకున్నాను

...............

తెలగజాము గడిచాయి ఆనాకు యెందుకో ప్రొద్దున్నే మెలుకువ వచ్చింది. మేడదిగి క్రిందకు వస్తున్నా.

తూర్పుదిక్కు కుంకుమ పూసినట్లుగా యెర్రగావుంది. ఏమిటో అది అని చూశాను. సహో యిప్పుడే తల్లనాగ కువ్వట్టున్నది, ఆ అపూర్వ దృశ్యాన్ని చూస్తూ అలాగే నిలబడి పోయ్యాను. క్రమక్రమంగా బాలభానుడు తన అరుణారుణకిరణాల రాగరంజితంతో ప్రకృతికి సరికొత్త వెలుగును ప్రసాదిస్తున్నాడు

ఆకాశపు టంచుల్లో నటునిటు కదిలే మేఘమాలికలు చెదిరిన ముంగురులులా వ్యాపిస్తున్నాయి. నవ్యనుదయించిన సూర్యబింబం నెన్నుదుట దిద్దిన కుంకుమ తిలకంలా ప్రకాశిస్తున్నది. ప్రకృతి నంతా కలయ జూచాను. ప్రకృతిలోని ప్రతి జీవ పదార్థము నవచైతన్యంతో తొణికిసలాడు తున్నది.

అటు చూడండి మా ఆవరణలోని పచ్చిక గడ్డిపైని. మంచుబిందువులా అరుణోదయంలో మంచి ముత్యాల్లా యెలా మెరుస్తున్నాయో పచ్చబాటపై పరచిన రత్నకంబళిలా మెరిసే ఆ హిమబిందు సందోహమును చూడ మనసు మరల్చుకోలేక పోతున్నాను

అల్లంతదూరాన వున్న ఆ పారిజాత తరువు విరిసిన తన పారిజాత ప్రసూనాలను విరజల్లుతూ సమస్త బ్రహ్మాండమునకు పుష్పాంజలి ఘటిస్తున్నట్లుగా వున్నది. దినకరుని లేత కిరణాలతో సమోత్సాహియైన ప్రకృతి కాంత విడిచిన ఆనందబాష్పాలుగా వాటిని మరింటాము.

ఎన్ని సూర్యోదయ వేళలలో ఈ మేడ మీదనుండి క్రిందికి వెళ్ళలేదు! కాని పవ యించే వెలుగులరేడును చూసి చూడకుండా వెళ్ళిపోతుండేదాన్ని. కాని నిలిచి నిదానించి చూస్తే యెంతటి సౌందర్యం నిండి నిబిడీకృతమైవుంది ప్రకృతిలో అనుకొని ఆశ్చర్యపోతున్నాను.

ఇప్పుడే వచ్చిందో యేమో మా అక్కయ్య నా భుజంతడుతూ "ఏమిటక్కమ్మలా యీపిట్టగోడ దగ్గర నిలబడావు" అన్నది.

"అక్కయ్యా! అటు చూడవే! సూర్యోదయం యెంత అందంగా వుందో. అయినా ఏదో నా పిచ్చిగాని అక్కయ్యా అలా చూస్తూ నిలబడ్డాను" అన్నాను.

"ఆఁ!...ఆ! ఆ పిచ్చిగిచ్చి యివ్వాళతో వొదులుతుందిలే ఎదపడ" అన్నది.

"ఏమిటీ అక్కయ్యా యిలంతా హడావిడిగా వుంది" దిగివస్తూ అడిగాను.

"పెళ్ళి చూపుల కొస్తున్నారే యివ్వాళ" అమితోత్సాహంతో వున్న అక్కయ్య అసలు సంగతి బయటపెట్టింది.

పెళ్ళిచూపులకా...యెవరికే అక్కయ్యా నాకా..." అంటూ కోపముగా పలక్కరించేసరికి మరికొన్ని వివరాలు లభించాయి.

"ఎవరేమిటే, స్వయంగా మా పినమామ గారబ్బాయి తేను" అంటూ అతనిభోగట్టా అంతా వివరంగా చెప్పేసింది.

"అయినా యిప్పుడు పెళ్ళేమిటి ఇక్కావాలే..." చాలా నెమ్మదిగా అన్నాను.

"ఇక్కడనే నీ యిష్టాయిష్టాలు యెవరూ అడగరులే...పద పద" అంటూ వెళ్ళిపోయింది.

ఆపూట మాయింట్లో హడావుడిని వర్ణించ డానికి మాటలు చాలవంటే నమ్మండి. పిండి వంటలు చెయ్యటం పూర్తికాలేదనే అమ్మ ఆదుర్దా. యిల్లుసరిగా సర్దటంలేదని పనివాళ్ళను హైరానపర్చి తను హైరాన పడుతున్న అక్కయ్య, మధ్యమధ్య మా పంతుల పెద బాబగారి సూపర్ విజన్ (మా అమ్మకు కొడుకైనా అల్లుడైనా ఆయనే గాబట్టి) పెళ్ళి వారు వచ్చినపుడు యే బట్టలు కట్టుకోవాలో యెంచుకోలేక తికమక పడుతున్న తమ్ముడు, చెల్లాయి. వాళ్ళను చూసి ఒకటే నవ్వవస్తోంది పోతున్నాను నా విషయం మాత్రం యెవరూ పట్టించుకోలేదు.

మధ్యాహ్నం నాలుగయింది. సరిగా మధ్యాహ్నం రెండుగంటలకు నన్నలంకరించడం మొదలెట్టిన మా అక్కయ్య బంగారు జట్కా చప్పుడు విన్నాక ఆ చీర బాగుండదని యిది, యిది కాదని అది మారుస్తూనే వుంది. అతిథిసత్కారాలన్నీ యధావిధిగా పూర్తయినాయి.

"మళ్ళీ ౕ గంటలబండికి వెళ్ళిపోవాలండీ అమ్మాయిని యిలా తీసుకురండి". అప్పంగా గార్దభస్వరంలాంటి ఓ గొంతుక విని పించింది.

ప్రక్కగదిలో నూలుకూర్చుని వున్న నన్ను అక్కయ్య చెయ్యిపట్టుకు తీసుకువెళ్ళి హాల్లో చాపమీద కూర్చోబెట్టింది.

"అమ్మాయి పేరేమిటమ్మా!" మళ్ళీ అదేగొంతు ప్రశ్నించింది.

"ఎవరిది బాబూ! ఈ కోకిలకంఠం అను కుంటూ కొద్దిగా తల పైకెత్తి చూశాను. ఎదురుగా 60 యేళ్ళకు పైబడ్డ ముసలాయన కన్పించాడు. పాలకొయను. పెద్ద వినాయకుడి బొజ్జంత బొజ్జ. ఎందుకో పెళ్ళి కొడుకును చూడాలనిపించలేదుగాని ఆయన నే యింకా పాలించి చూశాను. ఆయనకు బట్టతలకూడా. నున్నటి, నిగనిగలాడే రాగి చెంబులాంటి బట్టతల. సరిగ్గా ఆయన తలపు కొంచెం పైగా మా యింటి దూలాలకు వేలాడగట్టిన పెద్ద గుమ్మడికాయ (మాది కొత్తగా కట్టిన యిల్లులెండి)

ఆ నిగనిగలాడే బట్టతల, దానిపైని పెద్ద గుమ్మడికాయ చూడగానే చప్పున నాకో ఆలోచన తట్టింది. ఒకవేళ ఆ గుమ్మడికాయ క్రిందపడితే? అనిపించింది. వెంటనే


రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.



మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధార పడండి....ఇంతేగాక ఇది బట్టతల, చుండ్రు, వెరయుట రానీయదు.

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.

ప్రతిచోటా దొరకును





రీటా అందమైన కేశములను, పెంచును.

R.I-76

పిటో కంపెనీ, మద్రాసు.

ఇండియాలో గత 50 ఏండ్లుగా
గృహ పారిశ్రామిక వాడుకలో
విశేష ఆదరణ పొందుచున్న




షాలిమార్
తయారుగానున్న పెయింట్


షాలిమార్
అల్యూమినియం పెయింట్

be BRIGHT- say SHALIMAR

SHALIMAR PAINT, COLOUR & VARNISH CO., PRIVATE. LTD.
Calcutta - Bombay - Madras - New Delhi - Kanpur

JWTSPW.844 TEL

PAKCO ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
పనిచేయ ప్రారంభించుట తేలిక
తక్కువ ఇంధన ఖర్చు
క్రమమైన నడక
దిట్టమైన నిర్మాణం
ఎక్కువ మన్నిక
అద్భుతంగా పనిచేయును



బాస్కో ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు
మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజంట్లు.
Grams: "LAMP" K. S. SHIVJI & CO. (Estd. 1903)
Phone: 3617 పోస్టు బాక్సు నెం. 8, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

# పిచ్చిపిల్ల

"ధరఖర్వాటు డొకండు సూర్యకర
సంతప్త ప్రధానాంగుడై
త్వరతోడన్ బరువెత్తి చేరి
నిలిచెన్ దాళ ద్రుమచ్ఛాయ త
చ్ఛిరమున్ తత్ఫల భారవేగమున
విచ్చెన్ శబ్దయోగంబుగా..."

అన్న పద్యం గుర్తుకొచ్చింది. దాంతో అనాలోచితంగా పెద్దగా నవ్వేశాను. అంతా నిర్ఘాంతపోయ్యారు. అనాలోచితంగా అమర్యాదకరంగా ప్రవర్తించినందుకు నేనే చాలా చింతించి తలవంచుకు కూర్చున్నాను.

అంతదాకా చాలా బుద్ధిమంతురాల్లా కూర్చొని ఒక్కసారి పెద్దపెట్టున నవ్వినందుకు వాళ్ళేమనుకున్నారో యేమో గాని "ఇక వస్తామండి" అంటూ లేచారు పెళ్ళివారంతా.

"అయ్యో! అప్పుడేనా... కొంచెంసేపు కూర్చోండి చిన్నాన్నగారూ..." అంటున్న నాన్నతో.

"చాలే సంబరం! ఈ పిచ్చిపిల్లను మాకిచ్చి అంటగట్టాలనుకున్నావా? మంచి పెద్దమనిషివేలే" విసురుతూ విసురుతూ చాలు కూడా అడిగి మరీ వెళ్ళిపోయ్యారు.

వాళ్ళు గడపదాటగానే తయారాయిగా అమ్మ ఆరున్నొక్కరాగం అందుకుంది "అయ్యో... ఏం పాపం చుట్టుకుందిరా మాకూ. ఏడుకొండలవాడా!! నేనేమి చేశానురా యింక... తండ్రిలేని పిల్లలని ప్రాణం కంటె యెక్కువగా పెంచుకుంటుంటే యిది పిచ్చిదయి కూర్చుందిరా తండ్రీ ఆపద మొక్కులవాడా! ఏ సంబంధం చేశామురా నాయనా. నీ వొక్కని నమ్ముకున్నాను గదరా నాయనా..." అంటూ యేడవటం మొదలెట్టింది. అక్కడున్న నాన్నఫోటో కేసి చూస్తూ పమిటచెరగుతో కళ్ళనీళ్ళు వొత్తుకుంటున్నది. అసలు సంగతి అర్థంగాని తమ్ముడు చెల్లాయి అమ్మ యేడుస్తుంటే బిక్కమొహాలేసుకుని కూర్చున్నారు దూరంగా. వాళ్ళందర్నీ చూస్తుంటే నాకే యేడుపొస్తోంది.

ఇంతలో వాకిట్లోదాకా వెళ్ళి వాళ్ళను సాగనంపివచ్చిన మా బావ "అత్తగారూ మీరు దిగులుపడకండి. మందిప్పిస్తేసరి మతి చక్కగా వస్తుంది" అన్నాడు.

"ఏమో నాయనా! మందులేయిప్పిస్తావో, భూతవైద్యులకు చూపిస్తావో నీ యిష్టం. ఈ పిల్లకీ పిచ్చిగనక నయమయితే ఆపద మొక్కులవాడికి నిలువుదోపిడిచ్చుకుంటాను" అంటూ యింకా యేడుస్తూనే వున్నది మా అమ్మ.

(55 వ-పేజీ చూడండి)

# ★ హరివంశం ★

(31-వ పేజీ తరువాయి)

రాలు తేలుస్తూ వుంటాయి. కొన్ని మేఘాలు వున్నాయంటే, పరుగు గుర్రాల ఆకారాలుగా వుంటాయి. కొన్ని కొన్ని భిన్నాంజనాకారాలు తెలుస్తాయి. కొన్ని చిలుపజల్లులు పడుతూ వుంటాయి. ఇవి అన్నీ దేవేంద్రుడు ఎట్లా చెబితే అట్లా వింటాయి. అంకశం పడకపోతే ఏనుగులు ఎట్లా మాటవినవో, ఇంద్రుని వజ్రంపోటు అంటూ లేకపోతే ఈ మేఘాలూ మాటవినవు. అందుచేతనే ఇంద్రుణ్ణి పెద్దలు పర్జన్యుడని కూడా అన్నారు. అందుకే ఆ ఇంద్రుణ్ణి, మనమే కాదు, ఇతరులుగూడా ఆరాధిస్తున్నారు."

ఇంత చెప్పినా కృష్ణుడు ఏమీ మాట్లాడలేదు. పెద్దలకు అందువల్ల ఏమీ తోచలేదు. కృష్ణుడు ఇష్టపడకపోతే, నందుడు ఇష్టపడడు. నందుడు ఇష్టపడకపోతే, ఈ ఉత్సవం జరగదు. అందుచేత అంతా నందునివంక చూచారు. అసలు ఈ ఉత్సవం సంగతి ఎత్తిందే ఆయన అయెను! ఆయనవంక వారుచూచిన చూపులలో అభ్యర్థనంవుంది. నందుడు కృష్ణుని చూచి ఇట్లా అన్నాడు: "తండ్రీ! ఈ పండుగ ఆభీరులమైన మనకు ఆచారమై వుంది. ఈ ఆచారం తప్పవలసింది కాదు; నువ్వు అవునంటే అంతా సుష్ఠుగా జరిగిపోతుంది. ఇంతమంది పెద్దలు నాతో అదే ఇందాకటినుంచీ ఆలోచిస్తున్నారు. నీవు ఏమంటావు?"

కృష్ణుడు: నేను ఏమి అనడానికి ఏమివుంది పెద్దలు ఎట్లా అనుకుంటే అట్లా జరగవచ్చు! ఇందులో నాయిష్టం దేనికి?

"నీ యిష్టంలేకుండా, ఈ వ్రజంలో ఒక్కపనిగూడా జరగదు. ఏమంటావు, నందయ్యా" అన్నారు పెద్దలు.

నందగోపుడు, కృష్ణుణ్ణి "తండ్రీ! నీ యిష్టం ఏమిటి?"—అని గుచ్చి ప్రశ్నించాడు.

కృష్ణుడు: అయ్యా! ఈ పండుగ నాకు ఇష్టంలేదు.

సర్వగోకులంమీద, ఆ మాట వినగా పిడుగుపడినట్లయింది. ఇంద్రునికి ఈ ఉత్సవం చేయనిపక్షంలో, ఆ దేవుడు అలిగి ఏమన్నా చేయగలడు. ఇప్పుడు—ఈ బాలకుడు ఇట్లా అంటే—ఆమాట వినడమా! మరి ఆ బాలకుని అద్భుత కృత్యాలను గూర్చి ఏమనాలి! ఆ పెద్దలలో ఎవరికీ అతడు సామాన్య బాలకుడనే భావంలేదు, అభావం వ్రేపల్లెలోనే కొంత సమసిపోయింది. బృందావనం వచ్చినతర్వాత మరికొంత సమసిపోయింది. అయినా ఇంద్రునికి ఉత్సవం వద్దంటే ఎట్లా! పూర్వంనుంచి వస్తున్న ఆచారాన్ని, ఈ ఒక్క బాలునిమాట విని, ఆ బాలకుడు ఎటువంటి వాడు అయితే మాత్రం, వదులుకోవడం ఎట్లా? వృద్ధులకు ఇది పచ్చివెలగకాయ అయిపోయింది. వారు "కృష్ణా! ఇదేమిటి? ఇది ఏమి మాట! బాగా ఆలోచించే చెబుతున్నావా? ఇంద్రునికి కోపంవస్తే ఏమన్నా చేయగలడు! అది గ్రహించావా?" అని నిగ్గదీశారు.

కృష్ణుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. నాకు ఈ ఇంద్రోత్సవం పద్ధతి నచ్చలేదు అని గట్టిగా ఇంకోసారి చెప్పాడు. గోపయువకులకు కృష్ణుని ప్రత్యుత్తరం నచ్చిందీ; నచ్చలేదూ, "ఇంద్రునికి ఉత్సవం వద్దంటున్నావు, సరేనయ్యా! ఇక ఏమి చేయమంటావు" అని ప్రశ్నించారు వాళ్ళు.

కొందరు గోపవృద్ధులకు కృష్ణుడు ఏమిటో చెప్పడము, అంతా అట్లా చేయడము రుచించలేదు. వారికి ఇంద్రోత్సవం మీద మమకారము, ఇంద్రుని వలని భయము పోలేదు. "ఇది పూర్వకాలంనుంచి గల్లవులలో వున్న ఆచారం. దీన్ని ఎవరు తప్పించడానికి వీల్లేదు" అని వాళ్ళు అన్నారు.

"మీరు అట్లా అంటే ఎట్లా! కృష్ణయ్య సంగతి మీకు తెలియనిది ఏమివుంది? బృందావనం రాగానే పశువులకు, మనకు సంకటాలు సంప్రాప్తం కాగా రక్షించాడా లేదా? కృష్ణయ్య చేయి చేసుకోకపోతే, కాళిందిలో మనంగాని, మన పశువులుగాని, అడుగు పెట్టడం జరిగేదంటారా? తాళవనం సంగతి చెప్పనే అక్కరలేదు. ఆ బలభద్రయ్య అక్కడ రాసభదైత్యుల బాధ వదిలించివేశాడు. అప్పుడే అన్నీ మరిచిపోతే ఎట్లా!" అన్నారు మరికొందరు.

అప్పుడు గోపయువకులు ఇట్లా అన్నారు. అవి అన్నీ సరే. అట్లా వుంచండి. ఇవ్వాళ్ళ ఇంకో సంగతి జరిగింది. మేమంతా భాండీరం దగ్గర వున్నాము. అంతలో ఇద్దరు గడ్డం మనుష్యులు వచ్చారు. వాళ్లు ఋషులట; మాకు తెలియదు. మేము వాళ్ళను కొంచెం ఏడిపించాము గూడాను. అయితే వాళ్ళు మన కృష్ణయ్యను చూచి, రామయ్యను చూచి, అదోవిధంగా అయిపోయినారు. మన కృష్ణయ్యను నువ్వు రాముడివి, పరశురాముడివి, నరసింహావతారానివి అంటూ ఏమేమో ప్రార్థనలు చేశారు. ఆ ఋషులకే కృష్ణయ్య అంటే అంతభక్తి అయితే, మనం రోజూ కృష్ణయ్యవల్ల బ్రతుకుతున్నాము గదా, మనకు ఎట్లావుండాలి! ఇదుగో, మీ ముసలివాళ్ళతో ఇంతే; వెనకటి కథలను వదిలిపెట్టలేరు. వాళ్ళతో ఎందుకుగాని కృష్ణయ్యా! నువ్వు చెప్పు ఏమి చేద్దామంటావో?"

ఈ వృత్తాంతాన్ని విని గోపవృద్ధులు ఆశ్చర్యపోయినారు. ఆ ఋషులెవరని ప్రశ్నించారు. "వాళ్ళెవరైతే మనకేమయ్యా! మన కృష్ణయ్యకు నమస్కారం చేశారు. అంతే మాకు కావలసింది. ఏమంటావు కృష్ణయ్యా!" అన్నారు గోపయువకులు.

"ఇదుగో ఈ కథలలోకి దింపి, అసలు విషయం దాటకొట్టాలని చూస్తున్నారు. ఆ పప్పులు ఉడకవు. ఏది! కృష్ణయ్యా! ఈ ఇంద్రోత్సవం ఎందుకు వద్దో; వద్దంటున్నావు గనుక ఏమి చేద్దామంటావో చెప్పు" అన్నారు తిరిగి.

కృష్ణుడు పెద్దలవంక చూచాడు. ఏమిచేస్తే బాగుంటుందో చెప్పమంటారా అని అడుగుతున్నట్లు వుంది ఆ చూపు.

"సరే! కృష్ణయ్యా! నీయిష్టం ఏమిటో చెప్పు" అన్నారు గోపవృద్ధులు.

# పిచ్చిపిల్ల

(18-వ పేజీ తరువాయి)

"అత్తగారూ, ఇంక ఏడవకండి. మూడు రోజుల్లో విశాఖపట్టణం పిచ్చాసుపత్రిలో చేర్పిస్తాను. ముచ్చటగా మూడు నెల్లో మామూలు పిల్ల యిరాకపోతే నా చెవిని ఫక్కున కోయించుకుంటాను" అంటూ శపథంచేస్తున్న మా బావమాటలు వినగానే నా గుండె ఝల్లుమన్నది. ఇక్కడ అనుభవిస్తున్న ఈ యాతన చాలక యింకా పిచ్చాసుపత్రిలోని యమయాతనకూడ అనుభవించాలి గాబోలునా భగవంతుడా అనుకొని [illegible] కథలు [illegible] కోకిల [illegible] తెట్లాగున్నా యీ సాహిత్యంపిచ్చి నన్ను పిచ్చిపిల్లనుగా మాత్రం చేసింది.

ఇక బాలు బావా యీ సారస్వతసేవ. పిచ్చాసుపత్రిలో చేర్చకుంటావుంటే నీకు వెయ్యి నమస్కారాలు చేస్తాను.

"ఇక యీ పుస్తకాలు ముట్టుకుంటే ఒట్టే..." అనుకుంటూ తెంపలేసుకుంటున్న నన్ను చూపిస్తూ అక్కయ్య,

"ఓరేయ్ బాబూ, చిట్టీ, నా గోలి కాకపోకండి. పిచ్చి తిరిగితే మిమ్మల్ని కొట్టినాగూడ కొడుతుంది. అది పిచ్చిపిల్ల" అంటున్న మాటలు నాకు ముల్లులా గుచ్చుకున్నాయి. ★


శ్రీవత్స వారి
సినెడెక్స్
గజ్జి, తామర, పుండ్లు.
మొదలగు చర్మవ్యాధులకు
దివ్యౌషధము
శ్రీవత్స. కెమికల్స్ & డ్రగ్స్
[illegible] మద్రాసు